**పత్రికాప్రకటన** **కాకినాడ , నవంబర్ 6, 2019.**

**ఆన్ లైన్ ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ విధానం**

– ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్ర బోస్

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం చేసిందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే సేల్ డీడ్ ను ఆన్ లైన్ ద్వారా చేసుకోవచ్చునని ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖామాత్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

బుధవారం కాకినాడ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి తో పాటు రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణ దాస్, వ్యవసాయ శాఖామాత్యులు కురసాల కన్నబాబు తో కలిసి ఆన్ లైన్ ద్వారా సులభతర రిజిస్ట్రేషన్ విధానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ విధానాన్ని ఆస్తి కొనుగోలు, విక్రయాల్లో దళారుల ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకతతో ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ 1వ తేదీన ప్రారంభించరడం జరిగిందని , దీనిని విస్తృతంగా అలగాహన కల్పించే విధంగా ఒంగోలులో ప్రారంభించడం జరిగిందన్నారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారు తమ ఇంటి వద్దనే రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని, కంప్యూటర్ సెంటర్ లో కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చేయిచుకుని, అక్కడ పొందిన రశీదగు ద్వారా రిజిస్ట్రార్ కార్యాలయంలో అందిస్తే నిర్దేశిత సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆస్థి కొనుగోలు ముందు అనుసరించాల్సిన విధివిధానాలు, దస్తావేజుల తయారీ, ఆస్తి బదలాయింపుకు నియమ నిబంధనలు ఆన్ లైన్ ద్వారా దస్తావేజులు తయారీ విధానాన్ని పూర్తిగా తయారు చేసిన డాక్యుమెంట్ ను అందుబాటులో ఉంచడం ద్వారా వినియోగదారులకు పూర్తి సమాచారంతో ఈ ప్రక్రియను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని విస్తృత స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తొలుతగా జిల్లా స్థాయి అధికారులకు ఈ విధానాన్ని పట్ల అవగాహన కల్పిస్తున్నారని, అనంతరం క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేవిధంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ

కార్యక్రమాలు చేపట్టారని ఉపమనఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కురసాల కన్నబాబు ఆన్ లైన్ ద్వారా జరిగే సులభతర రిజస్ట్రేషన్ విధానాన్ని అడిగి తెల్సుకోవడంతో పాటు వాటిలో ఏమైనా సమస్యలు తలెత్తితే ఏమి చేయాలనే అంశాలను అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రివర్యులకు పూర్తి వివరాలు అందించారు.

ఈ సందర్భంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి రవి కుమార్, డిఐజి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సరోజ, జిల్లా రిజిస్ట్రార్ సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రులు కురసాల కన్నబాబు, ధర్మాన కృష్ణ దాస్ సులభతర ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ పై రూపొందించిన యూజర్ మ్యాన్యూవల్ ను విడుదల చేశారు.

( సమాచార శాఖ చే జారీ )